# శబ్దజ్ఞానం అలవరచుకోవాలి
# – ఆచార్య ఇ.సత్యనారాయణ

తేది: 08.03.2017

అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ శబ్ద జ్ఞానాన్ని అలవరుచుకోవాలని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలో భాషా సాంకేతిక బోధన శాఖ ఆధ్వర్యంలో "సాంప్రదాయ వ్యాకరణ బోధనావశ్యకత – బోధనా పద్ధతులు" అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల యు.జి.సి జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... నేటి తరం పదాలను స్పష్టంగా పలకడం అవరచుకోవాలన్నారు. కీలకోపన్యాసం చేసిన మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల ప్రాచార్యులు లింగమనేని బసవశంకరరావు సాహిత్యం వలన హృదయ వికాసం కలిగితే వ్యాకరణం వలన బుద్ధివికాసం కలుగుతుందన్నారు. విధ్వాంసులలో ప్రథముడు వ్యాకర్త అని, పాణికి అష్టాధ్యాయి ప్రపంచంలోనే అత్యుత్తమ వ్యాకరణ గ్రంథమన్నారు. చిన్నయసూరి తెలుగు సంస్కృతం నుండి జనించిందని భావించి బాలవ్యాకరణం రాశాడని, ఈ బాలవ్యాకరణం పతంజలి మహాభాష్యమంత గొప్పదన్నారు. వ్యాకరణం నేర్చుకోవడం వలన శబ్ద జ్ఞానం కలుగుతుందన్నారు. విద్యా విభాగం పీఠాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి ఏ భాషను నేర్చుకోవాలన్నా వ్యాకరణం అవసరమన్నారు. సదస్సు సంచాలకులు డా.జె.వి.సత్యవాణి భాషలో వ్యాకరణం ఏవిధంగా ఉంటుంది, ఆ వ్యాకరణం స్వరూప స్వభావాలు ఎలా ఉంటాయో నేటి తరానికి తెలియజెప్పే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య పెంచులయ్య, ఆచార్యులు శారద, పులికొండ సుబ్బాచారి, కరీముల్లా, డా.చిన్నరెడ్డయ్య, డా.విజయవర్ధిని, డా.తిరుపతి, పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






